VICTORY

విక్టరీ

# వ్యాసమాలిక



VICTORY

# వ్యాసమాలిక

© Immadisetty Akkeswara Rao
Charitable Trust, Vijayawada.

ప్రథమ ముద్రణ : 2012

వెల : రూ. **50-00**

**సోల్ డిస్ట్రిబ్యూటర్స్**

**సాయి వెంకటేశ్వర బుక్ డిపో**
26-27-77, బాటా షోరూమ్ ఎదురు,
గాంధీనగర్, విజయవాడ-520003.
ఫోన్ : (0866) 2570192, 2570309

**సాయి వెంకటేశ్వర బుక్ డిపో**
ప్లాట్ నెం. 3, 103, 2-4-1085,
సాయిలక్ష్మి నికేతన్, రామకృష్ణా హాస్పటల్ ఎదురువీధి,
కాచిగూడ కుమార్ థియేటర్ దగ్గర,
నింబోలి అడ్డ, హైదరాబాదు-500027
ఫోన్ : (040) 65528228, 24653879
(ఫాక్స్) 24745257, సెల్ : 9346771314

**మనవి**

మీకు కావలసిన మాచే ప్రచురించబడిన అన్ని రకముల పుస్తకములు అన్ని ప్రముఖ బుక్ షాపులలోను, విశాలాంధ్ర మరియు ప్రజాశక్తి బుక్ హౌస్ అన్ని బ్రాంచిలలోను లభించును. లభించని యెడల మమ్ములను నేరుగా సంప్రదించగలరు. పుస్తకాలలో ఏవైనా లోపాలు, తప్పులు ఉన్నా తెలియచేసిన తదుపరి ముద్రణలో సరిచేయ గలం. ఏ విషయమైన ఈ క్రింది ఈ మెయిల్‌కు తెలియ జేయవచ్చును.

**ramakumarimmadisetty@yahoo.com**

మీకు కావలసిన పుస్తకాలకు
**SBI online A/c. No.**
**31712393082**
**సాయి వెంకటేశ్వర బుక్ డిపో, విజయవాడ** పేరున జమచేసి, మీకు దగ్గర గల ట్రాన్స్‌పోర్టు వివరాలు తెలుపవలెను.

***Published by :*** **శ్రీ వెంకటేశ్వర బుక్ డిపో, విజయవాడ.**

We have made many efforts to present this book without errors. But some errors might have crept in. We do not take any legal responsibility for such errors and omissions. If you bring them to our notice we shall correct them in our next edition. All disputes are subject to Vijayawada Jurisdiction only.

# వ్యాసమాలిక

✍

**ఎ.శ్రీధర్,** ఎం.ఏ.

హెడ్ ఆఫ్ ది డిపార్ట్‌మెంట్ ఆఫ్ తెలుగు

కె.బి.ఎన్. కళాశాల, విజయవాడ-1

**శ్రీ వెంకటేశ్వర బుక్ డిపో**

**డోర్. నెం. 30-17-3ఎ, వారణాశివారి వీధి, సీతారాంపురం,**

**విజయవాడ- 520 002. ఫోన్ : 0866 - 2444156.**

# ముందుమాట

వ్యాసం అంటే భావాలను వివరించి చెప్పటం. ఒక అంశంపైన మన అభిప్రాయాలను క్రమపద్ధతిలో వెలువరించడం కూడా ఒక కళే. అనవసర విషయ ప్రస్తావన లేకుండా, అభిప్రాయాలను సూటిగా వెల్లడిస్తే చదివేవారికి ముచ్చటగా ఉంటుంది. కుతూహలం కలిగిస్తుంది.

వ్యాసం శరీరమైతే, ఉపోద్ఘాతం శిరస్సు వంటింది. వ్యాసంలోని పేరాలు శరీర భాగాల్లాంటివి. చివరి పేరాలో కొసమెరుపులా వ్యాస సారాంశాన్ని క్లుప్తంగా ప్రస్తావించి, తుది మెరుగులుదిద్ది వ్యాసాన్ని ముగించాలి.

తక్కువ మాటల్లో ఎక్కువ అర్థం స్ఫురించేలా లేఖలు వ్రాయటం కూడా ఒక కళే. ఎవరెవరికి, ఎలా ఉత్తరాలు వ్రాయాలి? లేఖలోని భాగాలు ఏ విధంగా ఉండాలి? అనే అంశాన్ని కూడా ఈ పుస్తకంలో తెలియజేశాము.

హైస్కూల్, కాలేజి విద్యార్థులు వ్రాసే అన్ని పబ్లిక్ పరీక్షలకు, ప్రభుత్వం వారు నిర్వహించే అన్ని రకాల ఎంట్రన్స్, పోటీ పరీక్షలకేగాక వ్యాసరచన, వక్తృత్వ పోటీలకు ఉపయోగపడే విధంగా ఈ పుస్తకాన్ని రూపొందించాము. ఆధునిక సాహిత్య ప్రక్రియలో ఒకటైన ఈ వ్యాసరచన వాడుక భాషలో ఉంటేనే పాఠకులకు సులభంగా అర్థమవుతుంది. అందుకే ఈ వ్యాసమాలికను అందరికీ సులభంగా అర్థమయ్యేటట్లు, మాట్లాడే భాషలోనే రచించి మీకు అందిస్తున్నాం. మా ప్రయత్నాన్ని హర్షించి, ఆమోదించి, తగు సూచనలిచ్చి ప్రోత్సహిస్తారని ఆశిస్తున్నాం.

**- పబ్లిషర్స్**

# విషయసూచిక


1. జాతీయ సమైక్యత
2. అవినీతి నిర్మూలనము
3. వాతావరణ కాలుష్యం (పర్యావరణ పరిరక్షణ)
4. నిరుద్యోగ సమస్య
5. వరకట్న సమస్య
6. ఆహార సమస్య
7. జనాభా సమస్య
8. ధూమపానం (పొగ త్రాగుటవలన నష్టాలు)
9. ధరల పెరుగుదల
10. భిక్షుక సమస్య
11. దొంగ వ్యాపారం
12. అస్పృశ్యత (అంటరానితనము)
13. మద్యపానము (మద్యపాన నిషేధం)
14. విజ్ఞాన శాస్త్రం – మానవ అభ్యుదయం
15. కంప్యూటర్
16. విద్యుచ్ఛక్తి
17. టెలివిజన్ (దూరదర్శన్)
18. కుటుంబ నియంత్రణ
19. వార్తా ప్రసార సాధనాలు
20. అంతరిక్షయానము
21. ఆకాశవాణి (రేడియో)
22. వయోజన విద్య

## వ్యాసమాలిక

23. విద్యార్థులు - రాజకీయాలు
24. విద్యార్థులు - నిర్బంధ సైనిక శిక్షణ (N.C.C.)
25. విద్యార్థులు - సంఘసేవ (జన్మభూమి కార్యక్రమం) (శ్రమదానం)
26. నేటి బాలలే రేపటి పౌరులు
27. దేశాభివృద్ధి - విద్యార్థుల పాత్ర
28. సహ విద్యాభ్యాసము (కో - ఎడ్యుకేషన్)
29. విద్య - దాని ప్రయోజనాలు
30. అడవులు - సంరక్షణ
31. ప్రపంచ శాంతి
32. విజ్ఞానవినోద (విహార) యాత్రలు
33. సాంకేతిక విద్య ఆవశ్యకత (వృత్తి విద్యలు)
34. లలిత కళలు
35. కవి - సమాజము (సాహిత్యము, ప్రయోజనము)
36. అణుశక్తి
37. మాతృభాషలో విద్యాబోధన
38. మహిళాభ్యుదయము
39. క్రీడలు
40. వస్తు (వైజ్ఞానిక) ప్రదర్శనలు
41. వరదలు - కరువులు (ప్రకృతి వైపరీత్యాలు)
42. దేశభక్తి
43. భారతదేశం - పరిశ్రమలు
44. స్త్రీ విద్య
45. దారిద్ర్య నిర్మూలనము
46. నీకు నచ్చిన కవి

47. నీకు నచ్చిన నాయకుడు
48. నీవు చూసిన పుణ్యక్షేత్రము
49. సాంఘిక దురాచారాలు - సంస్కరణలు
50. పౌరహక్కులు
51. ధనమూల మిదం జగత్
52. గ్రామాభ్యుదయం
53. గ్రంథాలయాలు
54. వార్తాపత్రికలు
55. మతము (Religion)
56. జాతీయ సేవా పథకం (N.S.S)
57. సహకార సంఘాలు (సహకారోద్యమం)
58. చలనచిత్రములు (సినిమాలు)
59. జాతీయకరణం
60. దేశభాషలయందు తెలుగు లెస్స (తెలుగు భాష విశిష్టత)
61. పొదుపు (మితవ్యయం)
62. ఉపాధికల్పన
63. మండల వ్యవస్థ
64. సత్యము
65. కుటీర పరిశ్రమలు
66. జాతీయ భాష
67. ఓపెన్ యూనివర్శిటీ (సార్వత్రిక విశ్వవిద్యాలయము)
68. ఐక్యరాజ్య సమితి
69. ఇంధన సమస్య
70. ఆధునిక నాగరికత

## వ్యాసమాలిక

71. ఓటు
72. పంచవర్ష ప్రణాళికలు
73. భారతదేశము - అలీన విధానము
74. సమ్మెలు - ఆందోళనలు
75. రవాణా సాధనాలు
76. పండుగలు
77. పశుసంపద
78. నదులు - ప్రాజెక్టులు
79. సాంఘిక సంక్షేమ పథకాలు
80. పరిపాలనా భాషగా తెలుగు
81. భూ సంస్కరణలు
82. క్రమశిక్షణ
83. పల్లెబాట - నగరబాట
84. సౌరశక్తి
85. అహింస
86. ఉగ్రవాదం (టెర్రరిజం)
87. వన్యప్రాణి సంరక్షణ
88. పచ్చదనం - పరిశుభ్రత
89. డ్వాక్రా గ్రూపులు
90. సాగునీటి సంఘాలు
91. వన సంరక్షణ సమితులు
92. సి.ఎం.ఇ.వై.
93. పాఠశాల విద్యాకమిటీలు
94. జలయజ్ఞం

## వ్యాసమాలిక

95. ఉచిత విద్యుత్తు
96. మహిళా సాధికారత
97. వికలాంగుల సంక్షేమం
98. కంప్యూటర్ విద్య - ఆవశ్యకత
99. స్వర్ణాంధ్రప్రదేశ్
100. మంచి నడవడిక
101. శాంతిదూత నెహ్రూ
102. స్వాతంత్ర్యదినోత్సవం
103. జాతీయ నాయకుడు - మహాత్మా గాంధీ
104. శాంతి భద్రతలు
లేఖలు

# 1 జాతీయ సమైక్యత

**ఒ**క దేశంలోని ప్రజా సమూహాన్ని జాతి అని అంటారు. ఆ జాతి యందలి జనులందరు కలసి మెలసి ఒక్కటిగా ఉండటాన్ని జాతీయ సమైక్యత అని అంటారు.

జాతి అనేది పుట్టుక, మతం, కులం, భాషను బట్టి నిర్ణయించడం జరగదు. ఒక ప్రభుత్వం పరిపాలనలో స్పష్టమైన సరిహద్దుల నడుమ జీవించే ప్రజాసమూహాన్ని ఒక జాతిగా పరిగణింపవచ్చును. ఈ సమూహంలో విభిన్న మతాలు, కులాలు, భాషలు గల వారు కలిసి యుండవచ్చును. ఈ విధంగా భిన్నత్వంలో ఏకత్వాన్ని సాధించడాన్ని జాతీయ సమైక్యత అంటారు.

మనది సువిశాలమైన భారతదేశం. విభిన్న మతాలకు, కులాలకు, భాషలకు నిలయం. భిన్న ప్రాంతాలలో విభిన్న ఆచార సంప్రదాయాలు, నాగరికతా సంస్కృతులు విరాజిల్లుచున్నాయి. అయినా కన్యాకుమారి నుండి కాశ్మీరం వరకు గల ప్రజా సమూహం భారత జాతిగా పరిగణింపబడుచున్నది.

ఐకమత్యం మహాబలం. జాతి మొత్తం ఒక్కత్రాటిపై ఉంటే అద్భుతాలు సాధించవచ్చు. కలసి ఉంటే కలదు సుఖం. కాని దురదృష్టవశాత్తు మన ప్రాచీన భారతదేశమున అనైక్యత అధికంగా ఉండేది. అందువల్లనే పరదేశీయులు మనదేశాన్ని ఆక్రమించుకొని చాలా కాలం పాలకులై పెత్తనం చెలాయించారు. భారతదేశంలోని పాలకులు పరస్పరం కలహించుకొని, విదేశీయుల ప్రవేశానికి వారి ఆధిపత్యానికి కారకులైనారు. ఆనాడు మహమ్మదీయ రాజులు మొదలుకొని ఫ్రెంచి, డచ్చి, పోర్చుగీసు, ఆంగ్లేయుల

వరకు మనదేశాన్ని ఏకచ్ఛత్రాధిపత్యంగా పరిపాలించడానికి కారణం జాతీయ సమైక్యత లోపించి యుండటమే.

ఈ విషయం గ్రహించిన మన జాతిపిత మహాత్మాగాంధీ భారత జాతిని ఒక త్రాటిపై నడిపించి జాతీయ సమైక్యతకు కృషి చేశారు. మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత కూడ నెహ్రూ, పటేల్ మొదలైన జాతీయ నాయకులు ఈ కృషిని కొనసాగించారు. భారత జాతిని ఒక్క గొడుగు క్రిందకి తెచ్చి జాతీయ సమైక్యతకు దోహదం చేశారు. ఈనాటి దేశ పరిస్థితులు గమనిస్తే వారి కృషి సంపూర్ణంగా నెరవేరలేదని చెప్పవచ్చును. సుమారు నూరు కోట్ల జనాభాతో, ఇరవై ఐదు రాష్ట్రాలతో కూడిన మన భారతదేశంలో జాతీయ సమైక్యత కొరవడింది. కాశ్మీరు ఉగ్రవాదులు, కొందరు వేర్పాటు వాదులు, మతోన్మాదులై రక్తపాతాన్ని సృష్టిస్తున్నారు. అస్సాంలో ఉల్ఫా తీవ్రవాదులు, పశ్చిమ బెంగాల్‌లో గూర్ఖాలాండ్ ఉద్యమకారులు దేశంలో కల్లోలం సృష్టిస్తున్నారు. పవిత్రమైన వేద భూమిగా ప్రఖ్యాతి గాంచిన మన భారత భూమి, ప్రస్తుతం స్వార్థపరుల అరాచకాలకు, వేర్పాటు ఉద్యమాలకు, కులమత ద్వేషాలకు ఆలవాలమై పోయింది. శాంతి భద్రతలు కరువైపోయాయి. జాతి సమైక్యతకు చిచ్చు రగుల్తొంది.

మన భారత ప్రభుత్వం ఈ విషయం గమనించి జాగ్రత్త వహించాలి. ప్రజల్లో ప్రాంతీయ, కుల, మత, భాషా విద్వేషాలను రూపుమాపడానికి కృషి చేయాలి. మనుషులంతా ఒక్కటే అనే భావాన్ని ప్రజల హృదయాల్లో హత్తుకొనేటట్లు విస్తృత ప్రచారం చేయాలి. విద్యాలయాలలో, ఉద్యోగాలకు చేసే దరఖాస్తులలో కుల మత ప్రసక్తి లేకుండా చేయాలి. అప్పుడే మనం జాతీయ సమైక్యతను సాధించగలం. దేశాన్ని ప్రగతి మార్గంలో నడిపించగలం.

# 2 అవినీతి నిర్మూలనము

**ప**రస్పర క్షేమం కోసం, సుఖప్రదమైన జీవితం కోసం, సంఘాన్ని పురోభివృద్ధి మార్గంలో నడిపించేదే నీతి. నీతిని పాటింపక జీవించడాన్ని అవినీతి అంటారు.

వేలాది సంవత్సరాల క్రితమే పెద్దలు నీతి సూత్రాలను ఏర్పరిచారు. సమాజాభివృద్ధి, సంఘ జీవనం, నీతిపైన ఆధారపడి ఉందని గ్రహించి పెద్దలు ఆ ఏర్పాటును చేసినారు. సత్యం, ధర్మం, న్యాయం, విశ్వాసం, విద్యుక్త ధర్మం, సహకారం, దయాదాక్షిణ్యాలు, మంచి మనస్సు కలిగి యుండటం, మంచిని కోరడం, ఇత్యాదులు నీతి మార్గాన్ని నిర్దేశిస్తాయి.

అవినీతికి ప్రధాన కారణం మనిషిలోని స్వార్థం. ఈ స్వార్థం ధన సంపాదన, అధికార దాహం, కీర్తి కండూతి మొదలగువానిపై ఆధారపడి ఉంది. "ధనమూలం మిదమ్ జగత్" అని ప్రజలు భావించినందువల్లే రానురాను ధన సంపాదనకై అక్రమమార్గాన్ని అవలంబిస్తున్నారు. మానవ సమాజంలో ఆస్తి హక్కు ప్రారంభమైనప్పుడే మనిషిలో స్వార్థం, ధనవ్యామోహం పుట్టాయి. అప్పటినుంచి మనిషి డబ్బు కోసం ఎటువంటి అకృత్యానికైనా వెనుదీయడం లేదు. "ఇందు కలదు అందు లేదను సందేహము వలదు. ఎందెందు వెదకి చూచిన అందందే కలదు అవినీతి" అన్నట్లుగా ఈనాడు అవినీతి రక్కసి సర్వత్రా విశ్వరూపం ధరించి ఉన్నది.

నీతి మార్గంలో ధనసంపాదన సమర్థనీయమే. కానీ స్వల్పకాలంలో అత్యధిక సంపదను సమకూర్చుకోవాలని సంఘములో దాదాపు ఎక్కువమంది భావించినందువల్ల అవినీతి పెరిగిపోతున్నది. కల్తీ వ్యాపారాలు, దొంగసరుకు రవాణా, పన్నుల ఎగవేత, రోడ్లు, వంతెనలు, ప్రాజెక్టులు మొదలైన వాటి నిర్మాణంలో అవకతవకలు, విద్యావ్యవస్థలో, ఉద్యోగాది రంగాలలో లంచాలుగా కాసుల వర్షం కురిపించి తమ పనులు చేయించుకొంటూ కొందరు అవినీతి

పరులు కోట్లాది రూపాయలు సంపాదిస్తున్నారు. లంచాలతో కోటీశ్వరులు కావాలనే దురాశతో ఎంతటి నీచానికైనా దిగజారిపోతున్నారు. జీవితంలో భోగాలు అనుభవించాలనే ప్రగాఢమైన కోరికయే ఈ అవినీతికి మూలము.

ఈనాడు రాజకీయ రంగంలో అవినీతి విలయతాండవం చేస్తున్నది. రాజకీయ నాయకులు కొందరు మానాభిమానాలు వదలి, ఉపన్యాసవేదికలపై నీతి సూత్రాలను వల్లించి, కుతంత్రాలతో ఎన్నికల్లో గెలిచి అధికార పీఠాన్ని హస్తగతం చేసికోవాలనే తాపత్రయాన్ని మనం చూస్తున్నాం. ఎన్నికల్లో గెలవడానికి ఎటువంటి నీచానికైనా దిగజారిపోతారీ నాయకులు. ఈనాడు ముమ్మరంగా జరిగే పార్టీల మార్పిడులు, పదవుల పంపకం, ప్రత్యేక సౌకర్యాలు పొందటం, నేరస్తులు, గూండాలు, రౌడీలకు ఆశ్రయం కల్పించి వారికి మద్దతునిచ్చి వారి సహాయం పొందటం మనం గమనిస్తున్నాం. ఇటీవల వివిధ స్కాముల్లో ఇరుక్కుపోయి కటకటాలపాలైన ప్రజాప్రతినిధులను కూడా చూస్తున్నాము. ప్రజలకు మార్గదర్శకులుగా ఉండవలసిన నాయకులు అవినీతి పరులుగా మారటం వల్ల "యధారాజా తధా ప్రజా' అన్నట్లుగా వారిని ప్రజలు అనుసరిస్తున్నారు. దానితో దేశం అవినీతిమయమై అవస్థలపాలవుతున్నది.

అవినీతి నిరోధానికి చట్టాలెన్ని వున్నా, ప్రజల మనస్తత్వాలలో మార్పు రానంతవరకు అవన్నీ వృధాయే. అవినీతికి పాల్పడటం మహాపాపం అనే భావం ప్రతి యొక్కరికీ కలగాలి. పాపభీతి ప్రజల్లో తగ్గిపోయింది. కాబట్టి అవినీతి విజృంభిస్తున్నది. చివరకు కొంతమంది స్వార్థపరులు దేశద్రోహానికైనా వెనుదీయడం లేదు. ఇదే విధంగా కొనసాగితే జాతి నైతికంగా పతనమై, నిర్వీర్యమై, తద్వారా దేశం సర్వనాశనమై, అప్రతిష్టపాలవడం తధ్యం. స్విట్జర్లాండ్, జపాన్ వంటి దేశాలలోని ప్రజలకు స్వార్ధచింతన బహుస్వల్పం. నీతి మార్గాన్ని అనుసరిస్తున్నందువల్లే అనతి కాలంలోనే ఆయా దేశాలు శీఘ్ర గతిని అభివృద్ధిని చెందాయి.

నీతికి కట్టుబడి ఉంటే దేశం నైతికంగా, ఆర్థికంగా, అన్ని రంగాలలో ప్రఖ్యాతిగాంచి సర్వతోముఖాభివృద్ధిని సాధించగలదు.

# 3 వాతావరణ కాలుష్యం

## (పర్యావరణ పరిరక్షణ)

**వా**తావరణం అనగా పరిసరాల యందలి గాలి. అది అపరిశుభ్రంగా తయారగుటను వాతావరణ కాలుష్యం అని అంటారు. సామాన్యంగా పట్టణాలలో, నగరాలలో ఈ వాతావరణ కాలుష్యం అధికంగా ఉంటుంది. దీనికి కారణం కర్మాగారాలు, పరిశ్రమలు గాలిలోకి వదిలే పొగ వలన వ్యాపించే విషవాయువులు.

పూర్వం వాతావరణం పరిశుభ్రంగా ఉండేది. ఆనాడు కుటీర పరిశ్రమల వల్ల నిరుద్యోగ సమస్య లేకుండా పోవుటయేగాక వాతావరణం ఆహ్లాదకరంగా ఉండేది. ఆనాడు భారీ పరిశ్రమలు, మోటారు వాహనాలు ఉండేవి కావు. దీనికి తోడు అనేక రకాలైన చెట్లను నాటేవారు. భూమిపై వృక్ష సంపద అపారంగా ఉండేది. గృహ నిర్మాణంలో శ్రద్ధ వహించి మరుగు దొడ్లను ఇంటికి దూరంగా ఏర్పాటు చేసికొనేవారు. శుభకార్యాలలో గుమ్మాలకు పసుపు కుంకుమలు రాయడం, మామిడాకులు అలంకరించడం చేసేవారు. దీనివల్ల కార్బన్ డయాక్సయిడ్, నీటి యావిరి వంటి కాలుష్యాలు నివారింపబడేవి.

ఈనాడు పరిస్థితి దానికి భిన్నంగా ఉంది. జనాభా విపరీతంగా పెరిగిపోతున్నది. అడవులను నరికి నివాసయోగ్యాలుగా చేసికొంటున్నారు. వృక్ష సంపద తరిగిపోతున్నది. పారిశ్రామిక విప్లవం తరువాత ప్రపంచం పరిశ్రమల మయమైపోయింది. అనేక పరిశ్రమలు, కర్మాగారాలు స్థాపించబడినాయి. దీనివల్ల ద్రవ్యోత్పత్తి జరిగినా మానవ మనుగడకు ముప్పు ఏర్పడింది. వాతావరణ కాలుష్యం తీవ్రతరమైంది. పెట్రోలు, డీజిలు మొదలైన చమురుల వాడకం విపరీతమైపోయింది. మోటారు వాహనాలు, పరిశ్రమలు మొదలగు వాటి నుండి వెలువడే పొగ, ధూళి వాతావరణంలో ప్రవేశించి కాలుష్యం

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Vyasamalika**

* * *